
# వియ్యపురాలు!

రావి-ఖన్-అవధాని



**మా బొంబాయి దొడ్డమ్మ చాలా చిత్రమైన వ్యక్తి. ఎప్పుడూ చలాకీగా ఎంతో హుషారుగా ఉంటుంది. ఆవిడకు అరవై ఏళ్లు నిండినా చూడ్డానికి యాభై ఏళ్లు నిండని మనిషిలా కనబడుతుంది.**

ఆవిడ అసలు పేరు సావిత్రి. కాని అందరం బొంబాయి దొడ్డమ్మనే పిలుస్తాం. మా అమ్మకి కజిన్ అవుతుందిట. ఎమ్మే పాసైంది. ఇంగ్లీషు, హిందీ, తమిళం, మహారాష్ట్ర భాషలు చక్కగా మాట్లాడగలదు. గొప్ప స్నేహశీలి. బంధుప్రీతి ఎక్కువ. ప్రతీ రెండు మూడేళ్ల కో పర్యాయం బొంబాయి నుండి వచ్చి బంధువులను, స్నేహితులను చూసి అందరి యోగక్షేమాలూ తెలుసుకొని వెళ్తుంది.

ఆవిడ భర్త సుందర శాస్త్రిగారు బొంబాయి టెక్స్‌టైల్ మిల్స్‌లో చీఫ్ ఇంజనీరుగా పని చేసి పది సంవత్సరాల క్రితమే పోయారు. వాళ్లకు ఇద్దరు కొడుకులు. పెద్దవాడు మధుకర్ డాక్టరు. రెండోవాడు వినయ్ దుబాయ్‌లో కంప్యూటర్స్ ఇంజనీరు. ఇద్దరబ్బాయిలకీ పెళ్లైయింది.

అనుకోకుండా ఈ రోజు ఉదయాన్నే బొంబాయి దొడ్డమ్మ వచ్చింది. ఆవిడతో కూడా ఒక గుజరాతీ ఆవిడ, ఒక మహారాష్ట్ర ఆవిడ వచ్చారు. వాళ్లిద్దరిదీ ఇంచుమించు మా దొడ్డమ్మ వయస్సే ఉంటుంది.

“చిన్నా! వీళ్లిద్దరూ నా ఫ్రెండ్సు... ఈవిడ మా చిన్నమ్మాయి!” అని నన్ను పరిచయం చేసి “వీళ్ల సింహాచలం, అరసవిల్లి అవీ చూస్తామంటే నా వెంట తీసుకొచ్చాను. పెద్దదా న్నయిపోయాను.

ఇక ఒంటరి ప్రయాణం చెయ్యలేను. ఏవిటో ఓపిక ఉన్నా, లేకున్నా ఎప్పుడూ నేను రావడమే కాని మీ రెవరూ రారు కదా?" అంది నిష్ఠూరంగా.

వాళ్లు స్నానం చేసి టిఫిన్ చేస్తూంటే మా పక్కింటి వారి అమ్మాయి సరోజ వచ్చింది. సరోజ అందంగా, నాజూగ్గా ఉంటుంది.

"చిన్నా! ఎవరే ఈ అమ్మాయి?" అని అడిగింది.

"పక్కింటి బులుసు వారమ్మాయి. వాళ్ల నాన్న కూడ ఇంజనీరు. ఈయన కొలీగ్" అన్నాను.

'అంటే మనవాళ్లే నన్న మాట. ఇలా రా అమ్మా' అని సరోజను తన పక్కన కూర్చోపెట్టుకొని వాళ్ల వివరాలన్నీ అడిగి తెలుసుకొంది.

"మీ అమ్మగారిని ఓ పర్యాయం రమ్మన్నానని చెప్పు" అంది.

సరోజ ఇంటికి వెళ్లి వాళ్లమ్మగారిని పంపించింది.

సరోజ అమ్మగారు శాంతగార్ని మా దొడ్డమ్మకు పరిచయం చేశాను.

"మీ అమ్మాయి సరోజకు ఈ యేడు పెళ్లి చేస్తారా? మేనరికాలు కాని, దగ్గర సంబంధాలు కాని ఉన్నాయా?" అని అడిగింది.

'మాకు మేనరికా ల్లాంటి దగ్గర సంబంధాలు లేవండి. మంచి సంబంధం వస్తే వెంటనే చేసేస్తాము' అన్నారు శాంతగారు.

"మీ అమ్మాయిని మా కోడలుగా చేసుకొంటాం. బొంబాయిలో మా మరిది గారబ్బాయి ఉన్నాడు. టాటా కంపెనీలో కంప్యూటర్స్ ఇంజనీరు - జీతం నెలకు పదివేలు. మా మరిది కూడ అందులోనే పని చేస్తున్నాడు. మీ లాగే వారికీ ఒక అమ్మాయి, ఒక అబ్బాయి. అమ్మాయికి పెళ్లైంది. అల్లుడు భిలాయిలో మేనేజరు.

"పెళ్లి కొడుకుది మంచి పర్సనాల్టీ. వయస్సు 26 సం॥ మాకు కట్నకానుకల ఆశ లేదు. మీ వారితో సంప్రదించి చెప్పండి" అంది దొడ్డమ్మ.

"చిన్నా! సరోజను మా మరిది కొడుకు రవీంద్రకు చేసుకుంటే బావుంటుందే. మన వేపు సంబంధం చూడమని నాకు చెప్పారు" అంది.

మా దొడ్డమ్మ మాటలకు శాంతగారెంతో ఆనందించి సాయంత్రం వాళ్లాయనను తీసుకొచ్చారు.

దొడ్డమ్మ వాళ్లకు రవీంద్ర నక్షత్రం, పుట్టిన తేదీ, బయోడేటా ఇచ్చింది. "మా వాళ్లకు జాతకాల మీద నమ్మకం లేదు. అయినా ఆడపిల్ల వారు కనుక పొంతన విషయం వెరిఫై చేయించండి. నేను రెండు మూడు రోజులుంటాను. నాతో బొంబాయి నుండీ ఫ్రెండ్సు వచ్చారు. వాళ్లకు సింహాచలం, అరసవిల్లి అవీ చూపించాలి. మా అల్లుడిగారి కారు రిపేరులో ఉందిట. అందుకని మాకు టాక్సీ ఏరేంజి చెయ్యమన్నాను. రెండు రోజులు దేవుడ్ని చూసి వస్తాం. మీరు ఈ లోగా చెప్పండి" అంది.

"టాక్సీ ఎందుకండీ? నా కారు తీసుకొని వెళ్లండి" అన్నారు.

"మీదా? ఒద్దండి. మీ కిబ్బంది" అంది మొహమాటంగా.

"మా కిబ్బందేం లేదండీ. ఉదయాన్నే డ్రైవరు కారు తెస్తాడు మీరు రెడీగా ఉండడండి. చూడవల్సినవన్నీ నిదానంగా చూసి రండి" అన్నారు.

"మీరు నాకు అప్పుడే వియ్యపురాలి హోదా కల్గించేరన్నమాట" అంది దొడ్డమ్మ నవ్వుతూ.

దొడ్డమ్మ వాళ్ల కారులో తన ఫ్రెండ్సును తీసుకెళ్లి సింహాచలం, అరసవిల్లి, శ్రీకూర్మం, ర్యాలీ చూపించి తీసుకొచ్చింది.

"నేను మా వాళ్లకి మీ అమ్మాయి సరోజ ఫోటో చూపించి వివరాలన్నీ చెప్తాను. మా రవీంద్ర ఫోటో మీకు పంపుతాను. మీరు ఫార్మల్‌గా మా మరిదికి పిల్లని చూడ్డానికి అబ్బాయిని తీసుకొని రమ్మనమని లెటర్ రాయండి. నేను వాళ్లను పంపుతాను" అని చెప్పింది దొడ్డమ్మ శాంతగారికి.

మా దొడ్డమ్మ బొంబాయి వెళ్లి రెండు నెలలైంది. ఆమె వద్ద నుండీ ఏ ఉత్తరమూ రాలేదు.

'మా వియ్యపురాలుగారు ఉత్తరం రాశారా?" అని రోజూ శాంతగారు న న్నడుగుతున్నారు.

ఆవిడ రోజూ అలా అడగటం, నేను లేదని చెప్పగానే ఆవిడ ముఖం చిన్నబోవటం నా కెంతో బాధగా ఉండి మా వారి చేత మా దొడ్డమ్మ మరిదిగారికి లెటర్ రాయించాను.

"సారీ! మీ కెవరో రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. మా అబ్బాయి రవీంద్రకు గత సంవత్సరమే వివాహమైంది" అని తిరుగు టపాలో వచ్చిన జవాబు చూసి నిర్ఘాంతపోయాము.

●


# NORTH INDIA TOURS

| | Frequency | Fare Rs |
|---|---|---|
| 1. Delhi-Badrinath-Kedarnath-Gangotri-Yamunotri-Delhi | Every Friday | * 2,500 |
| 2. Delhi-Badrinath-Kedarnath-Delhi | Every Mon / Fri | * 1,300 |
| 3. Delhi-Allahabad-Varanasi-Gaya-Ayodhya-Delhi | Every Friday | 2,000 |
| 4. Delhi-Simla-Kulu-Manali-Chandigarh-Delhi | Every Friday | 2,000 |
| 5. Delhi-Agra-Ajmer-Pushkar-Delhi | Mon / Thu | 650 |
| 6. Delhi-Mussoorie-Haridwar-Rishikesh-Delhi | Tue / Fri | 400 |

Fare includes Dormitory accommodation, Transport & Guide services.
* Veg.South Indian Meals will be served on tour at extra payment.
We are running LTC Tours for Central Govt. employees in collaboration with ITDC. All Tours are by Super Deluxe Buses, starting from our New Delhi Office. Contact our Offices at Madras Ph: 564864, Bangalore Ph: 2262633, Hyderabad Ph: 227233 and Vijayawada Ph: 62227 for advance Reservations. మీరు ఢిల్లీ వచ్చినపుడు ఆధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయుండి. ఢిల్లీలో రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని " అమరావతి / సుప్రభాత్ " రెస్టారెంట్లలో లభించును.

## SOUTHERN TRAVELS/HOTEL SOUTHERN

Recognised by Dept. of Tourism, Govt. of India, New Delhi.
ఢిల్లీలోని తెలుగు వారి ప్రముఖ వాణిజ్య సంస్థ

18/2, Arya Samaj Road,
W.E.A, Karol Bagh,
New Delhi - 110 005.
Ph.5739508, 5782932,5724085

A-5, Pavan Palace, Ground Floor.
Opp: T.S.R. Complex,
Dwarakanagar, Vizag - 530 016.
Ph : 545565,541099

SUVARNA